విమర్శ

1. విమర్శ అంటే?

జ. పరామర్శించడం, పరిశీలించడం, పరీక్షించుట

2. 'కవి కప్పి చెప్పితే విమర్శకుడు విప్పి చెప్పుతాడు' అన్నదెవరు?

జ. సి. నారాయణ రెడ్డి

3. ప్రథమాంధ్ర విమర్శకుడు?

జ. వీరేశలింగం పంతులు

4. ప్రథమాంధ్ర విమర్శన గ్రంధం?

జ. విగ్రహతంత్ర విమర్శనం

5. 'వివేక చంద్రికా విమర్శనం' గ్రంధ కర్త ?

జ. కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి

6. తెలుగులో ఆధునిక సాహిత్య విమర్శకు శ్రీకారం చుట్టింది?

జ. కట్టమంచి రామలింగారెడ్డి

7. కట్టమంచి రామలింగా రెడ్డి విమర్శనా గ్రంధం?

జ. కవిత్వతత్త్వ విచారం

8. వేమనపై ఉత్తమ విమర్శన చేసిందెవరు?

జ. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

9. మధుర విమర్శకుడిగా పేరు గాంచిందెవరు?

జ. రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ

10. రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ విమర్శనా గ్రంధాలు?

జ. 1) సారస్వతోపన్యాసాలు 2) సారస్వతలోకం

11. 'నన్నయ గారి ప్రసన్న కథా కవితార్థయుక్తి' అనే గ్రంధ కర్త?

జ. విశ్వనాథ సత్యనారాయణ

12. 'అల్లసాని వాని అల్లిక జిగిబిగి' అనే గ్రంధ కర్త?

జ. విశ్వనాథ సత్యనారాయణ

13. సాహిత్య విమర్శ– అవతరణ–వికాసములు గ్రంథ కర్త ?

జ. యస్వీరామారావు

14. 'ఆంధ్ర సాహిత్య విమర్శ – ఆంగ్ల ప్రభావం' అనే విమర్శనా గ్రంథం ఎవరిది?

జ. జి.వి. సుబ్రహ్మణ్యం

15. 'సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు' గ్రంథ కర్త?

జ. జి.వి. సుబ్రహ్మణ్యం

16. 'సాహిత్య మొర్మరాలు' ఎవరి విమర్శనా గ్రంథం?

జ. తాపీ ధర్మారావు

17. వీరరసంపై విమర్శనా గ్రంథం రచించిందెవరు?

జ. జి.వి. సుబ్రహ్మణ్యం

18. నవ్య సంప్రదాయ విమర్శలో అగ్రగణ్యుడు?

జ. జి.వి. సుబ్రహ్మణ్యం